విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



సంగమేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కాకాని

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం బద్వేలు క్రాస్ రోడ్ సమీపంలో సంగమేశ్వర స్వామి తిరునాళ్ళు గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో శుక్రవారం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సంగమేశ్వర స్వామి కళ్యాణానికి విచ్చేసి ఆయన చేతుల మీదుగా పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా మంత్రిగా సంగమేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఈ సంగమేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. వేలాది భక్తుల నిమిత్తం ఏర్పాట్లు చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పురాతన దేవాలయాన్ని పునర్నిర్మించేందుకు తమ వంతు కృషి చేయడం జరిగిందని మరొకసారి ప్రయత్నించి దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. బొమ్మిరెడ్డి బ్రదర్స్ అయినా మధు రెడ్డి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి కాకానికు ఫ్లెక్సీలు తో నాయకులు ఘన స్వాగతం పలికారు. వేలాదిమంది భక్తుల కొంగుబంగారమైన సంగమేశ్వర స్వామి వైభోపేతం తగ్గకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని భక్తులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ కటివేట్ చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ,సాయి మోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ,రామిరెడ్డి మనోహర్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి, చాన్ బాషా ,వెంకటసుబ్బ యాదవ్, చెముదు గుంట ఏడుకొండలు, గుమ్మ రవీంద్ర, కిషోర్ నాయుడు, సుధీర్ రెడ్డి ,మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, వేలాదిమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

అప్సా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిగారికి సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి అప్సా రాష్ట్ర నాయకులు అన్వర్ బాషా,జిల్లా అధ్యక్షులు కర్తము ప్రతాప్ రెడ్డి,హాజరై..విద్యా రంగానికి చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలను వివరించారు.ఎమ్మెల్సీ గా చంద్రశేఖర్ రెడ్డి ఆపదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తారని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యల పరిష్కారం కోసం చంద్రశేఖర్ రెడ్డి చూపుతున్న చొరవ అభినందనీయ మన్నారు.అనంతరం పలువురు అప్సా నేతలు,పాఠశాల కరెస్పాండెంట్స్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్సా నాయకులు యన్ వి సుబ్బయ్య, ఎస్ సురేష్,సయ్యద్ అలీ, కొండారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో సామాజిక సంస్కర్త ,రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ 132 రెండవ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. మనుబోలు అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో పూలమాల వేసి నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ లక్ష్మీనారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ వెంకటేశ్వర్లు, గుండాల వజ్రమ్మ ఈవోపీఆర్డి రమణ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. కాగితాలపూరు సచివాలయంలో సర్పంచ్ ఏడుకొండలు ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. అంబేద్కర్ నగర్ అంబేద్కర్ విగ్రహం మొత్తం పండుగ వాతావరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నినాదాలతో దద్దరిల్లింది. అదేవిధంగా ఉభయ కమ్యూనిటీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటికాల వెంకటేశ్వర్లు, భాస్కర్, దేవదానం ,ఆదిశేషయ్య, తదితరులు ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు మండలంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. పోలవరాజు గుంట పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి పూలమాలవేసి ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు దువ్వూరు కోదండ రామిరెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, అలగల సుధీర్, గృహ సారథులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే దమ్మాయిపాలెం పంచాయతీ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ సన్నారెడ్డి హారతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మురళీకృష్ణ, వైసీపీ నాయకులు దయాకర్ రెడ్డి, పాముల సీనయ్య, చిన్న తదితరులు పాల్గొన్నారు. ఈపూర్ లో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, సిపి నాయకులు నాగేశ్వరరావు, జనార్ధన్, మురళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పంటపాలెం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులుచేంగారెడ్డి, సచివాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో మాధవపాఠశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మాదవ ఇంగ్లీష్ మీడియం బిసి పాఠశాలలో ఐదవ తరగతి చ దువుతున్న పార్థ శివారెడ్డి సైని క స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలోప్రతి భకనబరిచి ఆరవ తరగతికి ఎంపికకాబడడం జరి గింది. రా ష్ట్ర స్థాయిలో జనరల్ విభాగం లో రాష్ట్ర వ్యాప్తంగా 15 సీట్లు కేటాయించగా పార్థు రెండవ ర్యాంకును కైవసం చేసుకుని కలికిరిలోని సైనిక పాఠశాలలో సీటు సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగులైన పార్థశివారెడ్డి తల్లి దండ్రులు తండ్రి కోటారెడ్డి బిఎస్ఎన్ఎల్లో జెటివోగా పని చేస్తున్నారు. తల్లి ఉషారాణి ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల లో గణిత శాస్త్ర ఉపాధ్యాయిని గా పనిచేస్తున్నారు. పార్థశివారె డ్డి స్థానిక మాధవ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నా రు. తల్లిదండ్రుల శిక్షణలో శ్రద్ధ తో చదివి కలికిరి సైనిక్ స్కూల్ కి ఆరవ తరగతికి పార్థు ఎంపిక కాబడిన శుభ సందర్భంగా తల్లి దండ్రులు, మాధవ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ యాజమాన్యంకు అభినందనలు తెలియజేశారు. ప్రతిభ చాటిన పార్థు భవి ష్యత్తులో వ్యోమగామి కావాలనేది తన ఆశయమని తెలిపారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర ఉదయగిరి: భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ రేణుక అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ షేక్ మస్తాన్ వలి ఎస్ ఎంజిఆర్ వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ కార్యదర్శి నరసయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన భారతదేశానికి రాజ్యాంగం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు మొట్టమొదటి భారతదేశం న్యాయ మంత్రిగా ఎన్నో సమస్యలతో చేసి దేశ ప్రజల మన్నలను అందుకున్నారు దేశ ప్రతిష్టలను కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఏకైక నాయకుడని కొనియాడారు స్థానిక వ్యవసాయ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేగొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ అంబేద్కర్ : మంత్రి కాకాణి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: భారతావని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, శుక్రవారం ఉదయం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతవరకు భారతావని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప మహనీయుడు, రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించి వారు రాజ్యాధికారం వైపు పయనించేలా జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన గొప్ప ధీశాలి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజం కోసం ముఖ్యమంత్రి (జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అలాగే ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనార్టీ వర్గాల్లో అట్టడుగు కులాల్లోని వారిని గుర్తించి రాజకీయంగా గుర్తింపు కల్పించడంతోపాటు ఐదుగురికి ఉప ముఖ్యమంత్రి పదవులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతివనం పేరిట అమరావతిలో అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటుకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి ఆ మహనీయుని అడుగుజాడల్లో పయనించి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎస్ టి ఎస్ సి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని శిక్షించి పాఠశాల అనుమతిని రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: విద్యార్థుల భవిష్యత్తును చక్కదిద్దాల్సిన ఉపాధ్యాయుడు తమ వంకర బుద్ధితో విద్యార్థినిల పై కన్నేసి అత్యాచారానికి పాల్పడుతున్న కీచక ఉపాధ్యాయుడు రమేష్ ను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయకురాలు మిట్టనూసల బ్రాహ్మణి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు చేవూరి దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో పయనించాలని ప్రతి తల్లితండ్రి కోరుకుంటూ పదిమందిని అడిగి పాఠశాలలను వెతికి మరి తమ పిల్లలను చేర్పిస్తారు. అయితే తమ పిల్లల పట్ల ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా, వెతికి మరి కీచక ఉపాధ్యాయులు మధ్య తమ పిల్లలను వదిలిపెడుతున్నామని వారికి తెలియక ఇబ్బందులను కొని తెచ్చుకుంటున్నారని వారు పేర్కొంటున్నారు. అయితే పిల్లల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన పాఠశాలల యాజమాన్యం కేవలం వారి వద్ద స్కూలు ఫీజుల రూపంలో అధిక మొత్తాన్ని వసూలు చేసే పనిలో ఉంటారే తప్ప పిల్లలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను మర్చిపోతున్నారని అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు సైతం మౌనం వహించటం సరికాదని వారు మండిపడ్డారు. స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయుడు రమేష్ తన విద్యార్థిని అయిన పదవ తరగతి బాలికపై జరిపిన సంఘటనకు పూర్తి బాధ్యత ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యమేదని ఉన్నత విద్యాధికారులు స్కూలు కి ఉన్న అనుమతులను రద్దుచేసి బాలికకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప విద్యార్థినిల పై ఏ ఉపాధ్యాయుడైన తప్పు చేయాలనే ఆలోచన రాకుండా విద్యార్థినిలను కాపాడుతుంది అని అన్నారు. బాధిత విద్యార్థిని తండ్రి తీర్చక ఉపాధ్యాయుడు రమేష్ పై పాఠశాల యాజమాన్యం కు పలుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం వలనే రమేష్ ఈ సంఘటనకు పాల్పడ్డాడని, చివరకు విద్యార్థిని తండ్రి పోలీసులను ఆశ్రయించాడంటే పాఠశాల యాజమాన్యం తమకు న్యాయం చేయకపోగా రమేష్ ను పాఠశాల యాజమాన్యం కాపాడుతుందని అర్థమవుతుందని వారు అన్నారు. అన్యాయం జరిగిన బాలికకు న్యాయం జరిగేంత వరకు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ న్యాయపోరాటం చేయటానికైనా సిద్ధమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేని సస్పెండ్ చేయాలి
వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ఎమ్మెల్యే- బిజెపి జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్

విశాలాంధ్ర - కావలి: భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్న స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వైసిపి అధిష్టానం సస్పెండ్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని నమస్కార్ హోటల్ లో పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు పిర్యాదులతో మాజీ ఎఎంసి చైర్మన్ సుకుమార్ రెడ్డిని వైసిపి అధిష్టానం సస్పెండ్ చేసిందని, అసలు సుకుమార్ రెడ్డి వెనుక ఉండి నడిపించిన ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని ముందుగా సస్పెండ్ చేయాలని అన్నారు. ఇసుక డంపింగ్ ను ఎమ్మెల్యే తన కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసుకొని అమ్మకాలు సాగిస్తున్నాడన్నారు. గత మునిసిపల్ కమిషనర్ ను అడ్డుపెట్టుకొని కావలి ని దోపిడీ చేశారని, ఆయన ఇక నా వల్ల కాదన్నందుకు ఆయనను సాగనంపారని అన్నారు. పోస్టింగ్ ల కోసం ఒక్కో అధికారి నుండి ఎంత వసూలు చేస్తున్నారో తెలుసన్నారు. కొన్ని పనులు చేయలేక అధికారులు ఒత్తిడికి లోనై ఆరోగ్యాస్ సమస్యలకు గురవుతున్నారన్నారు. సుకుమార్ రెడ్డిని అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారని, వ్యవస్థలు, వ్యాపారాలు, జర్నలిస్ట్ లపై దాడులు చేశారన్నారు. దళితుడైన హర్ష, ముసునూరు కు చెందిన కరుణాకర్ లను ఎంత చిత్ర వధ చేశారో అందరికీ తెలుసన్నారు. గడప గడపకు వెళ్ళే కార్యక్రమాల ఫ్లెక్సీలకు పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతున్నారంటే దాని వెనుక ఎంత దోపిడీ ఉందొ అర్థం అవుతుందన్నారు. వైసిపి అధిష్టానానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే ని సస్పెండ్ చేసి, విచారణ చేపట్టాలన్నారు. టిప్పర్ లారీలు పట్టణంలోకి వస్తూ, ప్రాణాలు తీస్తుంటే పోలిస్ వ్యవస్థ కళ్లు మూసుకొని ఉన్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్రం స్టిక్కర్స్ వేసుకొని ప్రచారం చేసుకుంటుందని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో కందుకూరి సత్యనారాయణ, అంచిపాక కమల, సివిసి సత్యం, వింతా రంగా రెడ్డి, మందా కిరణ్, బెల్లంకొండ మాల్యాద్రి, పద్మావతి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలో బస్టాండు మరియు బివిఎస్ఆర్ జడ్పీ హైస్కూల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 137 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి దళిత వాడ నందుఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బి. అనిల్ కుమార్ రెడ్డి ఆర్.లక్ష్మీదేవి ఎంపీడీవో ఏ. అప్పాజీ, ఎస్సై మహేంద్రా ఈవోపీఆర్డి డి నారాయణ, పీహెచ్ డాక్టర్ సురేంద్రబాబు, ఎంఈఓ బాలకృష్ణారెడ్డి ఏడిపిఎస్ నాయకులు నిజమాల ప్రసాద్ రేవూరి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, మహేష్, దండు.పెంచలయ్య, శోక భాస్కర్, సూరిపోగు నరసింహ, వినోద్, భార్గవ్, రమణ, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-అనుమసము ద్రంపేట: ఏఎస్ పేట మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీమతి బి పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎంపీడీవో ఏం భాస్కర్ ఏవో శ్రీనివాసరావు, తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుభద్రమ్మ వారి సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక వినాయక సెంటర్లో ఆ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఏ ఎస్ పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

సిపిఎస్ రద్దు చేయాలి: యుటిఎఫ్

విశాలాంధ్ర-ఉదయగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా అధికారం లోకి వచ్చిన వారం రోజుల్లో పై సిపిఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేసి తుంగలో తొక్కారని యుటిఎఫ్ నాయకులు బాబు రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక షాది మంజిల్ లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ సదస్సు జరిగింది. నాలుగు సంవత్సరాలు అవుతున్న హ హామీలు నిలబెట్టుకోలేక ఆర్థిక బకాయిలు చెల్లించడం గాని పిఆర్సి అరియర్స్ చెల్లించడం కానీ చేయలేకపోగా అనేక భోజన తపనలు తో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు త్వరలో త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు దురదృష్టమే ఏమంటే ఎమ్మెల్సీ అభ్యర్థి ఓడిపోవడమే ఈ7 కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ రాష్ట్ర కౌన్సిలర్ కే చంద్రశేఖర్ రెడ్డి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో అంబేద్కర్ జయంతివేడుకలు

విశాలాంధ్ర -బిట్రగుంట: భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కం జయంతి వేడుకలు శుక్రవారం బోగోలు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. బోగోలు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖ వైద్యుడు డాక్టర్ కొర్ర చంద్రశేఖర్ వైకాపా నాయకుడు వీరరఘు అంబేద్కర్ మిషన్ నాయకులు చింతల రమేష్ సింహాద్రి దళిత సంఘర్షణ సమితిజిల్లా అధ్యక్షుడు శెట్టిపల్లిమల్లి జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ నాయకుడు రవిచంద్ర జనసేన నాయకుడు నూరుద్దీన్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాసిల్దార్ జి వెంకటేశ్వర్లు విశ్వనాథరావు పేటగిరిజన కాలనీలో సర్పంచ్ గందూరి మంజుల సచివాలయ సిబ్బందితో కలిసి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. దళితసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో పాత హరిజనవాడ నుండి అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పై కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కు టిడిపి నాయకుల ఘన నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా, స్థానిక విఆర్ సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, బాణాసంచా కాల్చి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ దేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా గతంలో అంబేద్కర్ విధులు నిర్వహించారని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వ బిల్లును ఆమోదించలేదని ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు. నేటి, భవిష్యత్ తరాలకు ఆయన ఆశయాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. అనగాయన ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, బివి.లక్ష్మీ , సుశీలమ్మ, నగర యస్ సిసెల్ అధ్యక్షులు అరవ కిషోర్, 48వ డివిజన్ నాయకులు పోలినేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దిశా నిర్దేశం చేసిన వ్యక్తి అంబేద్కర్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జనసేన నాయకులు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విఆర్ సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంటరాని తనం, ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు ఎనలేని కృషి చేసిన వ్యక్తులలో అంబేద్కర్ ఒకరిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కిషోర్, సుధాకర్, పూసల మల్లేశ్వర రావు, మౌనేష్, చిన్న రాజా, ప్రశాంత్ గౌడ్, హేమ చంద్ర యాదవ్, వెంకీ, ప్రసన్న, వర్షన్, బాలాజీ, ఖలీల్, నారాయణ, షాజహాన్, వర, బన్నీ పాల్గొన్నారు.

మోడీ నిరంకుశ పాలనపై ప్రచారభేరి

విశాలాంధ్ర-ముత్తుకూరు: కేంద్రంలో ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి కొ మారి నందయ్య తెలిపారు. సిపిఐ, సిపిఎం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుల ఆదేశాల మేరకు మండలంలో ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు పాదయాత్ర చేస్తూ గ్రామ గ్రామానికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తామని, శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభమైన పాదయాత్ర సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీసిన వారి వారిపై కేసులు పెట్టి గొంతు నొక్కేస్తుందన్నారు. దేశంపదను ఆదానికి అప్పగించి, ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఆయనకు దోచిపెడుతుందన్నారు. మహిళలకు, మైనార్టీలకు, దళితులకు ఈ ప్రభుత్వం రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆదిశేషయ్య, సిపిఎం జిల్లా నాయకులు గోగుల శ్రీనివాసులు, మండల నాయకులు గడ్డం అంకయ్య, నక్క రాదయ్య, బ్రహ్మదేవం మోహనయ్య, మస్తాన్ షా, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - ఉలవపాడు: మండలం లోని అన్ని గ్రామాలలో విద్యుత్ సర్వీసులను విద్యుత్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించారు ఈ తనిఖీలలో అదనపులోడు వాడుతున్న 53 సర్వీసులను మీటర్ ఉండి మీటర్ తో సంబంధం లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఒక సర్వీసును ఒక కేటగిరి విద్యుత్ తీసుకొని మరొక కేటగిరి అదనంగా వాడుతున్న ఐదు సర్వీస్ లను గుర్తించారు మొత్తం 67 సర్వీసులకు 4,25,500రూ అపరాధ రుసుము విధిం చారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి శ్రీనివాసరావు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వీరయ్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్లోని విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి మే నెల 6వ తేదీన శనివారం జరుగు జయంతోత్సవం సందర్భంగా గోడ పత్రిక ను కందుకూరు లోని వైయస్సార్ సీపీ కార్యాలయంలోబ శుక్రవారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాలకొండ ఆలయకార్యనిర్వాహణాధికారి కె. బి. శ్రీనివాసరావు, కందుకూరు డీ ఎస్పీ కండె శ్రీనివాసులు గుడ్లూరు సీ ఐ సుబ్బారావు, ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ సిబ్బంది రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ని పురస్కరించుకుని, రెడ్ క్రాస్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో, నెల్లూరు జిల్లా స్టేట్ బ్యాంక్ సిబ్బంది సహకారంతో ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంప్ స్థానిక నెల్లూరు టౌన్ బ్రాంచ్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ మేనేజర్ శ్రీనివాస రావు, లక్ష్మి, రామచంద్ర రావు, సాయినాథ్ , ఛీఫ్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి యునానియన్ నాయకులు గిరిధర్, సనత్ కుమార్, సెక్రటరీ యశ్వంత్, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శ్వాస కోస వైద్య నిపుణులు పోకల రవిని సన్మానించారు. ఈ కార్యక్రమమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ సి.హెచ్ అజయ్ బాబు, మెడికల్ షాప్ కన్వీనర్ యు. మురళి క్రిష్ణ పాల్గొని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్య నిర్వహకులుగా సూరజ్ కుమాం సుకుమార్, నరేంద్ర,లాల్ కృష్ణ ,రాకేష్ వ్యవహరించారు.

తాహసిల్దార్ను కలిసిన వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు నూతన తహసిల్దార్ గా బోగోలు మండలం నుండి వచ్చిన లక్ష్మీనారాయణను మనుబోలు మండల వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి శుక్రవారం స్థానిక మనుబోలు తాహసిల్దార్ కార్యాలయంలో కలిసి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మనుబోలు మండలంలోని ఎంపీటీసీలను గురించి తెలుసుకున్నారు.

కుల, మత రహిత దేశం కోసం అంబేద్కర్ కృషి

విశాలాంధ్ర - కావలి : కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ కృషి అమోఘమని నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయతీ, నడింపల్లి గ్రామంలో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో అనుపల్లి జనార్దన్, షేక్.నాగూర్ సాహెబ్, శిఖరం రామకృష్ణ, అనుపల్లి పొట్టేయ్య కుమార్, కామేపల్లి గోపి, పెనుబాపల జగన్, అనుపల్లి త్రివేణ్, తదితరులు పాల్గొన్నారు

రాపూరులో జగనన్న నువ్వే మా భవిషత్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లో జగనన్న నువ్వే మా భవిష్య త్తు కార్యక్రమం కోత్తపెటలో పాపకన్ను మధుసూధ న రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి పర్యేక్షణలో రాపూరు మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి అద్వర్యాన రాపూరులో సచివాలయ కన్వీ నర్లు మాదమాల పిచ్చిరెడ్డి, దమ్మాయి రమణ య్య, రాపూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వేంకట సుబ్బయ్య, వ్యాపారవేత్త ముచ్చెలి మణి కుమార్‌లు జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నువ్వేమా నమ్మకం జగన్ అని ప్రతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించిన సంక్షే మ పథకాల గురించి వివరించి ఇంటి యజమాని అంగీకారంతో స్టిక్కర్ అంటించి 8296082960 మొబైల్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం జరి గింది. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ సిపినాయకులు, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

లింగసముద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-లింగసముద్రం : లింగ సముద్రం అంబేద్కర్ నగర్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరివాడు అంబేద్కర్ అని 132 జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లింగసముద్రం సర్పంచి పులి రాఘవులు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత ప్రజా సంఘాల నాయకులు పాలేటి కోటేశ్వరరావు దళిత నాయకులు జ్ఞానేశ్వరరావు టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టీచర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆం అంబేద్కర్ 132 జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు అంబేద్కర్ త్యాగాలు వెలకట్టలేని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూరి మిట్ల బాలకోటయ్య మాజీ సర్పంచి ఉమ్మడిశెట్ట నాగేశ్వరరావు టిడిపి నాయకులు చిట్టి తోటి బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు

మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మర్రిపాడు: అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, ప్రపంచ మేధావి సమతావాది, సత్య బోధి, నవ భారత రాజ్యాంగ నిర్మాణ కర్త భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మర్రిపాడు మండల వ్యాప్తంగా ప్రభుత్వప్రవేట్ పాఠశాలు, కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా కంపసముద్రం బాలుర వసతి గృహంలో సంక్షేమ అధికారి యం. అంకయ్య డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళీలు అర్పిస్తూ పుష్పాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి అంకయ్య మాట్లాడుతూ కమిషన్ నివేదిక ప్రకారం ఎస్సీ ఎస్టీ కాలనీలలో పౌర హక్కుల దినోత్సవం, గ్రామ సభలకు సంబంధించి మండల రెవిన్యూ అధికారులతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదామని అంకయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ,సంక్షేమ హాస్టల్ వార్డెన్ యం.అంకయ్య, విద్యార్థులు సిబ్బంది, ఎస్.కె. యాజ్దానీ బాషా, బి.వెంకటేశ్వర్లు,కె.మస్తానమ్మ, కంపసముద్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

మహనీయుడు అంబేద్కర్: జడ్పిటీసీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం ,భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని జెడ్పిటీసీ ఇంటూరి భారతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, ఈఓపీఆర్డీ సుమంత్పంచాయతీ కార్యదర్శులు మరియు మండలంలో ఉన్న సచివాలయంలలో ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర,చౌడబోయిన యానాది,స్వర్ణ నరసింహం, వడ్లమూడి జయమ్మ సర్పంచ్ ఇరుపని సతీష్,దేగా వెంకటేశ్వర్లు,చెన్నెబోయిన ఓబులుకొండయ్య, యాళ్ల సుబ్బరాజ్యం,ప్రగడ ఆదిలక్ష్మి,సాదు శ్రీలత, పారాబత్తిన కొండమ్మ, అనుమోలు అమరేశ్వరి, విన్జం వెంకటేశ్వర్లు,మన్నం వెంగమ్మ,దుగ్గిరాల రాఘవులు, దువ్వూరి కృపమ్మ,కొల్లూరి లక్ష్మమ్మ ,దార్ల కోటేశ్వరమ్మ, నత్తా వరమ్మ , పర్రె కనకరత్నం,నవులూరి రాజారమేష్,గడ్డం భవాని, పులి నరసింగరావు మరియు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుతగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జెడ్పిటీసీ ఇంటూరి భారతి ఎంపీపీ పొనుగోటి మౌనిక తదితరులు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి, అభివృద్ధికి తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పాస్టిక్ సెంటర్లో ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ నంద స్పాస్టిక్ సెంటర్లో బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి చాలా ఘనంగా నిర్వహించారు. సదరు కార్యక్రమమునకు మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ మస్తానయ్య, కో-కన్వీనర్ జోష్న, ప్రిన్సిపల్ గురునాధ రావు , వైస్ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వరి పాల్గొని జ్యోతి ప్రజ్వలను, పూలమాలను అలంకరించి వారి సేవలను కొనియాడారు. రెడ్ క్రాస్ సెక్రటరీ మస్తానయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహు ప్రజ్ఞాశాలి అని జాతి గర్వించదగిన వ్యక్తిగానూ, అంతర్జాతీయంగా అనేక ప్రశంసలు పొంది భారతదేశ గౌరవాన్ని ఇనుమడింపజేసి భారత దేశ అతి పెద్ద రాజ్యాంగాన్ని తయారుచేసి అనేక హక్కులు ప్రసాదించి, మనం అనుభవించు మార్గాలను ఏర్పరిచారని, వారి సేవలు సదా కీర్తింపదగినవని వారి అడుగుజాడలలో నడవవలసిందిగా పిల్లలకు తెలియజేశారు. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన కుల నిర్మూలన ,పేద బడుగు వర్గాల అభ్యున్నతికి అవిరళ కృషి జరిపి వారికి అన్ని రంగాలలో రిజర్వేషన్లు పొందుటకు చేసిన కృషి చాలా గొప్పది గాను, పార్లమెంట్లో వారి పోరాటం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు సాధించుకోవడం జరిగిందని, రాజ్యాంగ నిర్మాతగా ఖ్యాతిని గడించి మారుమూల ప్రాంతాలలో కూడా డాక్టర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహాన్ని ఏర్పరచి వారి సేవను ప్రజలు ఎల్లప్పుడూ స్మరించుకునేలా మనసులో చెరగని ముద్ర వేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గురునాథరావు అంబేద్కర్ సేవలు, రాజ్యాంగము, రాజ్యాంగం ద్వారా మనం అనుభవించుచున్న హక్కులు బాధ్యతలు చిరస్మరణీయమని ప్రశంసించారు అక్తర్ ఫిజియోథెరపిస్టు కూడా అంబేద్కర్ గురించి పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు రెడ్ క్రాస్ సిబ్బంది పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతికి ఘన నివాళులు ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-రాపూరు: ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ దంజరిగిందని, ముఖ్య అతిధు లుగా రాపూరి సిఐ బి. కోటేశ్వర రావు పాల్గొని పూలమాలతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి నివా ళు లర్పించారని,ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలక వర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించారని రాపూరు జడ్పిటిసి జిల్లా పరిషత్ వైస్ చెర్మన్ చిగురుపాటి ప్రసన్నా, రాపూరు మండల పరిషత్ తాత్కాలిక అధ్యక్షురాలు కుమ్మరి గుంట ప్రసన్న లు, అం బేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో రాపూరు ఎస్ఐ కాంతి కుమార్, వైసీపీ నాయకులు నల్లపల్ల వెంకటర మణారెడ్డి,ఎంఎంటి మధు రెడ్డి కేకులు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా ఎమ్మా ర్పీఎస్ వెంకటగిరి నియోజిక వర్గం ఇన్చార్జి గోవింద రంగయ్య మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాపూర్ మండల అధ్యక్షులుమద్దూరి శ్రీనివాసులు మహిళా నా యకురాలు కూనిపోగు సంపూ ర్ణమ్మ, ఎస్ కోటి, కదిరి తిరుపాల్,రాపూరు ఎమ్మార్పీఎస్ పట్ట ణ అధ్యక్షులు మాతంగి ప్రణ య్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగానికి బిజెపి తూట్లు

మోడీని గద్దె దింపుదాం-దేశాన్ని కాపాడుదాం

- ప్రచార కార్యక్రమ ర్యాలీ నిర్వహించిన వామ పక్షాలు

విశాలాంధ్ర - కావలి: భారత రాజ్యాంగానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పోదుస్తుందని , దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులు పెరిగాయిపోతున్నాయని వామపక్ష నాయకులు తెలిపారు. బహుముఖ ప్రజ్ఞశాలి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపియం ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లోశుక్రవారం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ప్రచార కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని అన్నీ గ్రామాలలో "మోడీని గద్దె దింపి, దేశాన్ని కాపాడాలని" ప్రచార కార్యక్రమం ప్రారంబించారు. వామపక్షాల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంటరాని తనంపై అంబేద్కర్ సమర శంఖం పూరించారన్నారు. దళితులు, మహిళలు, కార్మిక హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోదుడు అంబేద్కర్ అని అన్నారు. కుల, మత రహిత ఆదునిక భారత దేశం కోసం అంబేద్కర్ జీవిత కాలం పోరాటం చేశారన్నారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కాయ కష్టం చేయకుండానే అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తీ గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం వచ్చిందన్నారు. అన్న దమ్ముల్లా కలసి మెలసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తుందన్నారు. నిరుద్యోగులకు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను మోసం చేసిందన్నారు. పెట్రోల్, డిజల్, గ్యాస్ ధరలు భారీగా పెంచుతున్నారన్నారు. అధిక భారాలు, విభజన హామీల అమలు అడిగే దైర్యం, నిలదీసే దమ్ము గాని రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు. ప్రజల మీద, ఉద్యమాల మీద నిర్బంద కాండ చేస్తూ, పోలీసులతో అణచివేతలకు పాల్పడుతున్నారన్నారు. దేశం, రాష్ట్రంలో అలుము కుంటున్న చీకట్ల నుండి దేశ, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడుకోవాలని, ప్రజాస్వామ్య హక్కుల కోసం కేంద్ర మత్వోనాద మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరుమూరు సుబ్రమణ్యం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, కృష్ణ మోహన్, వి.పార్వతమ్మ, నారాయణ, నరసింగరావు పాల్గొన్నారు.

పేదరికం నుండి బయటపడటానికి చదువే ఏకైక మార్గం

ఇదే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించిన స్ఫూర్తి:కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పేదరికం నుండి బయటపడి సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి చదువే ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ పేర్కొన్నారు.శుక్రవారం భారత రాజ్యాంగ ప్రధాత, భారతరత్న దా బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తోలుత నగరంలోని వి ఆర్ సి సెంటర్లో దా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో డాబిఆర్. అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాంకృతం చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశం లోని ప్రజలందరూ ఒకటిగా ఉండాలనే ఉద్దేశంతోనే అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారన్నారు. పేదరికంలో పుట్టినప్పటికి చదువనే ఆయుధంతో గొప్ప నేతగా ఎదిగిన మహామనిషి అంబేద్కర్ అని కలెక్టర్ పేర్కొన్నారు. పేదరికంలో పుట్టి కష్టాలను సైతం లెక్కచేయకుండా కేవలం భారతదేశం లోనే కాకుండా ఉన్నత చదువుల కోసం విదేశాలకు సైతం వెళ్లి చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగారాన్నారు.. వారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని నేటితరం విద్యార్థిని, విద్యార్థులలో నింపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలను చదివిస్తేనే వారి కుటుంబాలు ఆర్థికంగా పైకి వస్తాయన్నారు.విద్య ద్వారానే పేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమై సాధికారత సాధిస్తాయన్నారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యకు పెద్ద పీట వేసి విద్యారంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలయ్య, సుదర్శన్, సంయుక్త కలెక్టర్ రోణంకి కుర్మనాథ్, ట్రైని కలెక్టర్ విద్యాధరి, డి ఆర్ ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా ఏస్సీ సంక్షేమ సాధికారిత అధికారి వెంకటయ్య, పి యం 15 సూత్రాల సెంట్రల్ కమిటీ సభ్యులు ఏలీషా, పి యం ఆదర్శ గ్రామీణ యోజన సెంట్రల్ కమిటీ సభ్యులు మురళి, రాష్ట్ర యానాదుల సంఘం అధ్యక్షులు పెంచలయ్య, నాయకులు విజయ్ కుమార్, ప్రసన్న, జయరాజు, సోమశేఖర్, సుబ్బారావు, చంద్రశేఖర్, వెంకయ్య, కేశవ రావు, ఆరవ రాయప్ప ఇంకా పలువురు నాయకులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం బద్దివోలు క్రాస్ రోడ్ సమీపంలో వెలసి ఉన్న శ్రీ సంగమేశ్వర తిరునాళ్ళ గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో శుక్రవారంశ్రీ కామాక్షితాయి సంగమేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణంను రేబాల సుజన్ కుమార్ రెడ్డి, రజిత దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఒక్క మనుబోలు మండలం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాలైన గూడూరు చిల్లకూరు చెన్నూరు విందూరు తదితర గ్రామాల నుండి భక్తులు వేలాదిమందిగా పాల్గొన్నారు .ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు ట్రాఫిక్ సమస్యలు వాటిల్లకుండా ఎస్సై ముత్యాలరావు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వామివారికి ఎవరికి అధిక సంఖ్యలో చందాలను సమర్పించారు. ఏది ఏమైనా సంగమేశ్వర ఆలయం కండలేరు గట్టు భక్తులతో కిటకిటలాడింది.

నవరత్న ప్రదాత సీఎం జగన్: జెడ్పిటీసీ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: నవరత్న ప్రదాత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని నవరత్నాల ద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని జెడ్పిటీసీ ఇంటూరి భారతి స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలంలోని బడేవారిపాలెం గ్రామ సచివాలయం కోడ్ నెంబర్.10890082 పరిధిలో నేడు (శుక్రవారం)మా నమ్మకం నువ్వే జగన్ -జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి జడ్పిటీసీ ఇంటూరి భారతి హాజరై మాట్లాడుతూ ప్రతి గడపలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పథకాల ద్వారా లబ్ధిపొందారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ ఇంటూరి భారతితో పాటు వైసీపీ నాయకులు ఇంటూరి హరిబాబు, నలమోతు చంద్రమౌళి, కొల్లూరి లక్ష్మీనరసింహం,ముప్పా మాల్యాద్రి, పోకూరి సింగయ్య, పోకూరి సుబ్బయ్య,ఇంటూరి వెంకటేశ్వర్లు,కొల్లూరి సుబ్బయ్య, కొల్లూరి నరసింహం, పోకూరి నరసింహం సచివాలయ కన్వీనర్లు, గ్రామనాయకులు, గృహసారథులు గడపగడపకు తిరిగి జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమాల గురించి వివరిస్తూ గత ప్రభుత్వం పరిపాలన గురించి జగనన్న ప్రభుత్వం పథకాల తేడా గురించి వివరించి ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందుతున్నారు అని వారికి వివరిస్తూ గృహ యజమానుల నుండి అంగీకారంతో గృహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటికి అంటిస్తూ, కరపత్రాలు ఇచ్చి మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు ఈ కార్యక్రమములో గ్రామ వైసీపీ నాయకులు, గృహసారథులు వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అల్లూరు పాత బస్టాండ్ కొడలు వద్దా గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు ఎల్లు.సాల్మన్ రాజు .పప్పు సుధాకర్ .ముసలి నరేంద్ర. పొంగులూరి శ్రీనివాసులు. పొంగులూరి సుధాకర్ .చంతాటి రంజిత్ కుమార్ .దానం మాల్యాద్రి. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కి ఘన నివాళులు:విద్యార్థి జేఏసీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: అంబెద్కర్ 132వ జయంతి సందర్భంగా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఆదిత్య సాయి మాట్లాడుతూ షెడ్యూల్ కులాల తెగలు ఇతర వెనకబడిన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహా త్యాగశిలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . సామాజిక అణిచివేత దోపిడీనుంచి షెడ్యూల్ కులాలు తెగలు ఇతర వెనకబడిన వర్గాలకు రక్షణ కల్పించడం వారి విద్య ఆర్థిక పరమైన హక్కులను భరోసా ఇవ్వడమే లక్ష్యంగా 46వ రాజ్యాంగ అధికారం రూపుదిద్దడంలో అంబేద్కర్ గారు కీలక పాత్ర పోషించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉల్లిపాయల మురళికృష్ణ యాదవ్, ముజీర్, వసీమ, శ్యాము ఇతరులు పాల్గొన్నారు

స్ఫూర్తిదాయకుడు అంబేద్కర్:బిజెపి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నేటి యువతకు, భావితరాలకు స్ఫూర్తిదాయకుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి లు అన్నారు. తొలుత స్థానిక విఆర్ సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి ఆయనని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలు ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని, దేశ ఖ్యాతిని నలుమూలలా చాటాలన్నారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆశయాలను అనుసరించి విద్యావంతులుగా తయారవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం, స్థానిక విఆర్సి సెంటర్ లోనే అంబేద్కర్ విగ్రహాన్ని నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాచపాలెం రఘు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపకర్త అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ నేతల కీలక భేటీ



విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: వైయస్ఆర్నేతల సుమారు 20 నిమిషాలు చర్చలు జరిపారు.హైదరాబాద్ నుంచి రాగానే ఆగ మేఘాల మీద సమావేశానికి హాజరెయ్యారు. ఆదాల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి తో భేటీ అయిన లోక్ సభ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి రాజ్య సభ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో చర్చించారు.

జగనన్న లేఔట్లలో మౌలిక వసతులు కల్పించండి:కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాలపై కమిషనర్ వికాస్ మర్మట్ శుక్రవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో హౌసింగ్ విభాగం, టిడ్కో విభాగం అధికారులు పాల్గొన్నారు. టిడ్కో గృహాల నిర్మాణ పురోగతి, జగనన్న లే అవుట్లలో మౌలిక వసతుల కల్పన తదితర వివరాలను అధికారులతో సమీక్షించారు. సమీక్షా సమావేశంలో ఈ.ఈ నాగరాజు, డి.ఈ.ఈ హరిగోపాల్, డి.ఈ.ఈ దయాకర్, హౌసింగ్ విభాగం సిద్దిఖ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహదారుని కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు ధనుంజయరెడ్డిని తూర్పు రాయలసీమ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని చంద్రశేఖరెడ్డి కోరారు.

అంబేద్కర్ త్యాగాలు వెలకట్టలేవనివి: సర్పంచ్

విశాలాంధ్ర-వలేటివారి పాలెం: అంబేద్కర్ త్యాగాలు వెలకట్టలేనివని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అన్నారు. శుక్రవారం చుండి సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని ప్రపంచవ్యాప్తంగా ఆయన భారతదేశాన్ని చేసిన సేవలు వెనలేనివని భారతదేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించి ఆయన తన కుటుంబాన్ని సాహిత్యం పక్కన పెట్టి అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చౌడబోయిన యానాది, పంచాయతీ కార్యదర్శి ఊటుకూరి అనిల్ వీఏఏ రవీంద్ర, నాయకులు ఇరుపని అంజయ్య, వలంటీర్లు,పూలిగుంట రాజేష్, ఆచాకార్యకర్త వరమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలను అవిష్కరించిన సిఐ,డిఎం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని అగ్ని మాపక కార్యాల యం లో ఏప్రిల్ 14 నుండి 20 తేది వరకు అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మొదటి రోజైన శుక్రవారం వారం ముఖ్య అతిథులుగా రాపూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటీశ్వరావు, రాపూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా అగ్ని ప్రమాదాల్లో అశువులు బాసిన సిబ్బందికి రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. తదనంతరం అగ్నిమాపక శాఖ గురించి,దాని ప్రాముఖ్యత, అవశ్యకతను గురించి తెలియజెసారు.అగ్ని మాపక సిబ్బంది అగ్ని మాపక వాహనాలను రాపూరులోని ప్రధాన రహదారుల్లో తిప్పుతూ ప్రజలకు అగ్ని ప్రమాదలపై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపుతూ కరపత్రాలను పంపణి చెసి ప్రజలకు తెలియజేసారు.

అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

విశాలాంధ్ర-కొండాపురం: మండలం లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు మండలంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. కొండాపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బద్దిపూడి మాచర్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి మాట్లాడుతూ మన భారతదేశం లో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు. మన దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై పూర్తి స్థాయి లో అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని కోరారు. అలాగే ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్థాయి లో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెలుకోవచ్చునన్నారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త ఎస్.ఐ పైక్ ఖాజావలీ కోరారు శ్రీ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891 జన్మించారు. "బాబాసాహెబ్" అని ప్రసిద్ధి పొందారు. మేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని స్ఫూర్తి లక్ష్యాలతో యువతరం నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో.ఎస్.ఐ పైక్ ఖాజావలీ పంచాయతీ కార్యదర్శి పృథ్వి రాజ్ అధికారులు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడి సిబ్బందిలు., ఆశ వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కావలి ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర - కావలి: బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవా సంస్థ (బీస్) ఎనిమిదవ వార్షికోత్సవంలో కావలి పట్టణానికి చెందిన కావలి డివిజన్ బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవా సంస్థ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడు నాగిశెట్టి. శ్రీనివాసరావులను సన్మానించారు. శుక్రవారం నెల్లూరు 'ఇరుకల పరమేశ్వరి దేవాలయం సమీపంలోని కాపు భవనం నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా బీస్ కార్యవర్గం వీరిని సన్మానించింది.

బిజెపి అధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు

విశాలాంధ్ర - కావలి: భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం అధ్యక్షతన శుక్రవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ తరతరాలుగా బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్ వారి అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారని, ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారన్నారు. పారిశ్రామికీకరణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి దిశ చూపించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా బడుగు బలహీనర్గాలకు ఆశా జ్యోతిగా నిలిచారన్నారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాకు కమల, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరు వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.